teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 134 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 6 నవంబర్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.


## వందేమాతరంకు 150 ఏళ్లు

- దేశవ్యాప్తంగా 150 ప్రదేశాలలో బీజేపీ భారీ ఉత్సవాలు
- వేడుకలను పండుగలా జరుపుతాం: తరుణ్ చుగ్
- దేశవ్యాప్తంగా మారుమోగనున్న వందేమాతరం గీతం






## వాట్సాప్ యూజర్లకు బిగ్ అలర్ట్

వేగంగా పెరుగుతున్న వాట్సాప్ హ్యాకింగ్ కేసులు

అనుమానమా.. పిర్యాదు చేయండి

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో

.. వివరాలు 2లో



## రోడ్డు ప్రమాదాలపై సర్కార్ ఫోకస్

విస్తృతంగా అవగాహన ర్యాలీలకు నిర్ణయం

ఆర్టీఏ అధికారులను ఆదేశించిన మంత్రి పొన్నం

రోడ్డు ప్రమాదాలపై విస్తృతంగా అవగాహన ర్యాలీలు నిర్వహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీఏ శాఖ అధికారులకు సూచించారు.

.. వివరాలు 2లో



## రాష్ట్రంలో అంగన్వాడీల పనితీరు
# దయనీయం
### అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై ఆందోళన

- పోషణ్ 2.0 నివేదికలో షాకింగ్ నిజాలు
- 5 జిల్లాల్లో అధికారుల తీవ్ర నిర్లక్ష్యం
- అంగన్వాడీ పిల్లల పోషణ గాలికి..!
- కోడిగుడ్ల సరఫరా 32%, పప్పు ధాన్యాలు 28% మాత్రమే
- 3.78 లక్షల చిన్నారులకు అందని 'అపార్' ఐడీ




రాష్ట్రంలోని పలు అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై ఆందోళనకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'సాక్షం అంగన్వాడీ పోషణ్ 2.0' నివేదిక ప్రకారం ముఖ్యంగా జనగాం, జయశంకర్ భూపాలపల్లి, నిర్మల్, యాదాద్రి భువనగిరి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అంగన్వాడీ కేంద్రాల పనితీరు దయనీయంగా ఉన్నట్లు వెల్లడైంది.

2

## ఢిల్లీ కాలుష్యంపై స్పందించిన
# చైనా ఎంబసీ



- సాయం చేస్తాం.. మా అనుభవం పంచుకుంటాం "చైనా ఆఫర్"
- ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఢిల్లీ
- 400 దాటిన గాలి నాణ్యత సూచీ

న్యూ ఢిల్లీ, నవంబర్ 05 (తీన్మార్ న్యూస్): దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం నెలకొన్న సంగతి తెలిసిందే. గత కొన్నిరోజులుగా అక్కడ గాలి నాణ్యత పూర్తిగా తగ్గిపోయింది. గాలి నాణ్యత సూచి 400 దాటిందని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు గణాంకాలు తెలిపాయి. ఈ క్రమంలోనే చైనా భారత్కు సాయం చేసేందుకు ముందుకొచ్చింది. భారత్లోని చైనా ఎంబసీ అధికార ప్రతినిధి యాజింక్ ఎక్స్లో దీనికి

మిగతా 2 లో

## తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో
# ఎదురుకాల్పులు

### పలువురు మావోయిస్టులు మృతి

ఆయుధాలను స్వాధీనం చేసుకున్న భద్రతా దళాలు

ఇంకా కొనసాగుతున్న కాల్పులు, కూంబింగ్

మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది



02



## అధికారుల తప్పులున్న
# కేసుల పునర్విచారణ

- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- ఠాణా పరిస్థితికి ఇన్స్పెక్టరే బాధ్యత వహించాలి
- నేరాన్ని ఆదిలోనే అణిచివేయాలి
- టెక్నాలజీతో అప్ డేట్ అవ్వాలి
- పోలీసు అధికారులకు సీపీ సూచన
- హైదరాబాద్ పోలీస్ బ్రాండ్‌ను కాపాడాలి

హైదరాబాద్, నవంబర్ 05 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పలు కేసుల విచారణలో

మిగతా 2 లో




## పాలనపై చర్చకు
# లై డిటెక్టర్ టెస్ట్ కు రా..

చర్చకు నేను రెడీ.. టైమ్, ప్లేస్ చెప్పు

సీఎం రేవంత్‌కు కేటీఆర్ ఓపెన్ ఛాలెంజ్

బీఆర్ఎస్ హయాంలో జూబ్లీహిల్స్‌కు రూ. 5328 కోట్లు

కేటీఆర్ 'ప్రగతి నివేదిక' విడుదల

హైదరాబాద్, నవంబర్ 05 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ హయాంలో 2014 నుంచి 2023 వరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో

మిగతా 2 లో

## కేటీఆర్‌పై క్రిమినల్
# కేసు పెట్టండి

ప్రచారంలో మైనర్ల వినియోగంపై ఆర్ఓకు ఫిర్యాదు

రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు

ఎన్నికల నిబంధనల ఉల్లంఘన అంటూ తీవ్ర ఆరోపణ

హైదరాబాద్, నవంబర్ 05 (తీన్మార్ న్యూస్): మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారంటూ తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆయన

మిగతా 2 లో




## హైదరాబాద్ మెట్రో
# కీలక నిర్ణయం

- ప్రయాణికుల భద్రత కోసం ప్లాట్‌ఫామ్‌లపై స్టీల్ గ్రిల్స్
- ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టిన మెట్రో కార్పొరేషన్

హైదరాబాద్, నవంబర్ 05 (తీన్మార్ న్యూస్): ప్రయాణికులకు భద్రత కోసం హైదరాబాద్ మెట్రో రైల్ కార్పొరేషన్ అనేక చర్యలు చేపడుతోంది. నిత్యం

మిగతా 2 లో

## తిరుమలలో
# కొనసాగుతున్న భక్తుల రద్దీ

శ్రీవారి సర్వదర్శనానికి 18 గంటలు

హుండీ ఆదాయం రూ. 4.42 కోట్లు



05

## 420 హామీలపై
# డిబేట్‌కు రండి



11లోగా కేసీఆర్ అరెస్ట్.. లేదంటే చీకటి ఒప్పందమే?

బీజేపీ, కాంగ్రెస్ మధ్య ముదిరిన మాటల యుద్ధం

సీఎం రేవంత్‌కు కిషన్‌రెడ్డి స్ట్రాంగ్ రిప్లై

హైదరాబాద్, నవంబర్ 05 (తీన్మార్ న్యూస్): బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం లేకపోతే ఈనెల 11లోగా సీబీఐతో కేసీఆర్, హరీశ్‌రావును అరెస్ట్ చేయించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సవాలు విసిరిన విషయం తెలిసిందే. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే వాళ్లిద్దరినీ

మిగతా 2 లో

## జూబ్లిహిల్స్ ప్రచారంలో రేవంత్ రెడ్డిపై
# నిషేధం విధించాలి

- సిఎం ఇస్లాం మతాన్ని, ముస్లింలను అవమానించారు
- రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్



02

# రాష్ట్రంలో అంగన్వాడీల పనితీరు దయనీయం

తెలంగాణ బ్యూరో, నవంబర్ 05 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని పలు అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై ఆందోళనకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'సాక్షం అంగన్వాడీ పోషణ్ 2.0' నివేదిక ప్రకారం ముఖ్యంగా జనగాం, జయశంకర్ భూపాలపల్లి, నిర్మల్, యాదాద్రి భువనగిరి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అంగన్వాడీ కేంద్రాల పనితీరు దయనీయంగా ఉన్నట్లు వెల్లడైంది. ప్రతి అంగన్వాడీ కేంద్రం ఉదయం 9 గంటలకల్లా తెరుచుకోవాల్సి ఉండగా, ఈ జిల్లాల్లో మాత్రం ఉదయం 11 గంటలకు తెరుచుకుంటున్నట్లు ఏడబ్లూసీ అప్లికేషన్ లో గుర్తించారు. మిషన్ వాత్సల్యలో భాగంగా రాష్ట్రంలోని అన్ని బాల సంరక్షణ సంస్థలను (సీసీఐ) ప్రతివారం కనీసం ఒక అధికారి డీడబ్లూఓ, సీడీపీఓ, సూపర్వైజర్ ఎవరో ఒకరు తప్పనిసరిగా సందర్శించాలి. కానీ రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్ నగర్, సంగారెడ్డి జిల్లాలు సందర్శించడంలో వెనకబడ్డాయి.




**పోషకాహార సరఫరాలో వైఫల్యం**

గర్భిణులు, బాలింతలు, ఆరేళ్లలోపు పిల్లలకు అందించాల్సిన పోషకాహార సరఫరాలో కొన్ని అంగన్వాడీ కేంద్రాలు తీవ్రంగా వెనకబడ్డాయి. నాణ్యత, సరైన పరిమాణంలో పోషకాహారాన్ని అందించడంలో నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. రాష్ట్ర సగటున కోడిగుడ్ల సరఫరా 32 శాతం మాత్రమే ఉంది. 341 అంగన్వాడీ సెంటర్లలో మొదటి బ్యాచ్ గుడ్ల సరఫరా వంద శాతం జరగలేదు. పప్పు ధాన్యాల సరఫరా సగటున 28 శాతం మాత్రమే ఉంది. 21 జిల్లాలలో 50 శాతం కంటే తక్కువ సరఫరా జరిగింది. అలాగే అక్టోబర్ 22 వరకు వెల్లడించిన నివేదిక ప్రకారం నాలుగు జిల్లాల్లో పప్పు ధాన్యాల సరఫరా ఇంకా ప్రారంభం కాలేదు. అందులో జోగులాంబ గద్వాల, కొమురంభీం అసిఫాబాద్, వనపర్తి, సూర్యాపేట జిల్లాలు ఉన్నాయి.

**నిధుల వినియోగం ప్రశ్నార్థకమే**

3 నుంచి 6 ఏళ్ల వయస్సు గల మొత్తం 6,67,617 మంది చురుకైన పిల్లల్లో 3,78,750 మందికి ఇంకా అపార్ ఐడీ లేదు. ఈ ప్రక్రియను అక్టోబర్ 30 వరకు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కానీ ఆ ప్రక్రియ పూర్తి కావడానికి మరికొంత సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రాం(ఎస్ఎన్ పీ) కింద మొత్తం 33 జిల్లాలకు బియ్యం, పప్పు, నూనె, గుడ్డు, కూరగాయలు, ఇంధన ఖర్చుల కోసం రూ. 96,50,38,121 కేటాయించారు. హైదరాబాద్, కొమరం భీం అసిపాబాద్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల ఈ ఐదు జిల్లాల్లో నిధులు ఖర్చు చేయడం ప్రారంభించలేదు. కేంద్ర ప్రాయోజిత పథకాలకు (సీఎస్ఎస్) సంబంధించిన చెల్లింపులు ఈ నెల నుండి ఎస్ఎన్ఏ స్పర్శ్ ద్వారా జరనున్న నేపథ్యంలో బడ్జెట్ ను వెంటనే ఖర్చు చేయాలని డీడబ్లూఓలకు ఆదేశాలున్నాయి.

## అధికారుల తప్పులున్న కేసుల పునర్విచారణ

మొదటి పేజీ తరువాయి

అధికారుల తప్పులు స్పష్టమైయ్యాయని, ఆ కేసులను తిరిగి ఇన్వెస్టిగేషన్ చేస్తామని పోలీసు కమిషనర్ సజ్జనార్ తేల్చి చెప్పారు. బుధవారం ఆయన తెలంగాణ ఇంటిగ్రేటెడ్ పోలీస్ కమాండ్ సెంటర్ లో నగర పోలీసు కమిషనరేట్ పరిధిలోని సీనియర్ ఆఫీసర్స్ తో పాటు అన్ని ఠాణా ఇన్స్ స్పెక్టర్ లతో సమావేశమయ్యారు. కమిషనరేట్ పరిధిలో నెలకొన్న పరిస్థితుల పై సజ్జనార్ సమీక్ష జరిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని సీపీ పేర్కొన్నారు. ప్రతి ఒకరు పోలీసు విధులను నిబద్ధతతో నిర్వహించాలన్నారు. పోలీసు స్టేషన్ పరిధిలో నెలకొనే పరిస్థితులకు ఆ ఠాణా ఇన్స్ స్పెక్టర్ బాధ్యత వహించాలన్నారు.

చిన్న నేరమేనని వదిలేస్తే అది పెద్దదిగా మారి ప్రమాదకరంగా మారే అవకాశం ఉండడంతో ప్రతి నేరాన్ని ఆదిలోనే అణిచివేసే విధంగా పోలీసు ఆఫీసర్ లు పని చేయాలని సీపీ సూచించారు. పోలీసు డ్యూటీని ప్రేమించాలని, వృత్తి నైపుణ్యం తో ప్రజలకు మెరుగైన పోలీసింగ్ ను అందించాలన్నారు. నేరాలను అరికట్టడం తో పాటు క్రిమినల్స్ కదిలికల పై నిఘా పెట్టడానికి ప్రతి పోలీసు ఆఫీసర్ టెక్నాలజీతో అప్ డేట్ అవ్వాలని తెలిపారు. దేశంలో హైదరాబాద్ పోలీసుకు ప్రత్యేక బ్రాండ్ ఉందని దానిని అప్రతిష్ట పాలు చేసే విధంగా పోలీసు అధికారులు పని చేస్తే శాఖాపరమైన చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ప్రతి ఒకరు బేసిక్ పోలీసింగ్ సిద్ధాంతాన్ని పాటించి ప్రజల మెప్పు పొందాలన్నారు.

## కేటీఆర్‌పై క్రిమినల్ కేసు పెట్టండి

మొదటి పేజీ తరువాయి

తన ఎన్నికల ప్రచారంలో మైనర్లను (చిన్న పిల్లలను) ఉపయోగిస్తున్నారని ఆరోపిస్తూ హైదరాబాద్‌లో రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు అందింది. షఫీవుద్దీన్ అనే ఓటరు ఈ ఫిర్యాదును దాఖలు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా కేటీఆర్ ప్రచార కార్యక్రమాలలో చిన్న పిల్లలను భాగస్వాములను చేస్తున్నారని ఆయన తన ఫిర్యాదులో స్పష్టంగా పేర్కొన్నారు.




ఇది ఎన్నికల నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించడమేనని ఫిర్యాదుదారుడు ఆరోపించారు. ఈ ఉల్లంఘనకు పాల్పడిన కేటీఆర్‌పై తక్షణమే క్రిమల్ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కేటీఆర్‌పై ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలని షఫీవుద్దీన్ తన ఫిర్యాదులో కోరారు. ఈ ఫిర్యాదుపై రిటర్నింగ్ అధికారి ఏ విధంగా స్పందిస్తారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## హైదరాబాద్ మెట్రో కీలక నిర్ణయం



మొదటి పేజీ తరువాయి

ఆఫీసులు, స్కూళ్లు, కాలేజీలు, ఇతర పనుల కోసం మెట్రోలో ప్రయాణించేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. నిత్యం మెట్రో రైళ్లలో లక్షలాది మంది ప్రయాణిస్తున్నారు. దీంతో కాలు పెట్టడానికి కూడా వీలు లేకుండా స్టేషన్లు, ప్లాట్‌ఫామ్‌లు నిండిపోతున్నాయి. దీంతో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మెట్రో అధికారులు చూస్తున్నారు. ఇక మెట్రో రైలు వచ్చే సమయంలో ప్లాట్‌ఫామ్‌పైకి వస్తున్న ప్రయాణికుల మధ్య తోపులాటలు చోటు చేసుకుంటుండటంతో వారు రైలు పట్టాలపై పడే ప్రమాదం ఉంది. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా మెట్రో అధికారులు ముందుగానే అలర్ట్ అవుతున్నారు. మెట్రో ప్లాట్‌ఫామ్‌లపై స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మెట్రో రైలు డోర్ల వద్ద కాకుండా కోచ్‌ల పొడవునా.. ప్లాట్‌ఫామ్‌పై ఈ ఉక్కు కంచెను ఏర్పాటు చేయనున్నారు.

# వాట్సాప్ యూజర్లకు బిగ్ అలర్ట్

తెలంగాణ బ్యూరో, నవంబర్ 05 (తీన్మార్ న్యూస్): సైబర్ నేరగాళ్లు రోజుకో ఎత్తుగడతో మోసాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా ఇన్ స్టంట్ మెసెంజర్ యాప్ వాట్సాప్ ను వేదికగా చేసుకుని మోసాలకు పాల్పడుతూ అమాయకులను అందినకాడికి దోచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో వాట్సాప్ యూజర్లకు బిగ్ అలర్ట్ ఇచ్చింది. వాట్సాప్ హ్యాకింగ్ కేసులు వేగంగా పెరుగుతున్న తరుణంలో హ్యాకింగ్ బారిన పడకుండా ఉండేందుకు సలహాలు సూచనలు జారీ చేసింది. వాట్సాప్ ఎలా హ్యాక్ అవుతుంది? మొబైల్ హ్యాక్ అయ్యిందని అనుమానం వస్తే ఏం చేయాలి? ఫిర్యాదు ఎలా చేయాలి? ఇలాంటి విషయాలపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడ్వైజరీ జారీ చేసింది. సైబర్ నేరగాళ్లు వాట్సాప్ ద్వారా ఏపీకే ఫైళ్లను ఆర్టీఏ చలాన్/బ్యాంక్ కేవైసీ, కొరియర్ నోటీస్/ఇన్వాయిస్ చెల్లింపులు, వీడియో/ఫోటో షేరింగ్ యాప్ పేర్లతో పంపిస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. ఇవి ఇన్ స్టాల్ చేస్తే మీ ఎస్ఎంఎస్/ఓటీపీ/కాంటాక్ట్స్/వాట్సాప్ పై నియంత్రణ తీసుకుంటారు. ఐఫోన్ వినియోగదారులను కూడా కాల్/ఎస్ఎంఎస్ ఫార్వార్డింగ్ ట్రిక్ ద్వారా టార్గెట్ చేస్తున్నారు. వాట్సాప్ లో వచ్చింది అని తెలియని ఏ యాప్ అయినా ఇన్ స్టాల్ చేయొద్దని తెలిపింది.



**వాట్సాప్ ఎలా హ్యాక్ అవుతుంది? అండ్రాయిడ్ లో**

వాట్సాప్ లో ఒక లింక్ లేదా ఏపీకే పంపుతారు. మీరు దాన్ని ఇన్ స్టాల్ చేస్తారు. అంతేకాదు ఆ యాప్ కు వచ్చే ఎస్ఎంఎస్/ఓటీపీలు ఇతరులు చదివే అనుమతులు ఇస్తారు. ఆ ఓటీపీతో నేరగాడు మీ వాట్సాప్ ను తన ఫోన్ లో రిజిస్టర్ చేస్తాడు. మీ వాట్సాప్ లాకౌట్ అవుతుంది. వెంటనే నేరగాడి చేతుల్లోకి వెళ్లిపోతుంది. సైబర్ నేరగాడు మీ పేరుతో మీ ఫ్రెండ్స్/ ఫ్యామిలీ కి మెసేజ్ చేసి డబ్బులు అడుగుతాడు.

**ఐఫోన్ లో:**

నేరగాడు 21లిసంఖ్యచలాంటి నెంబర్ డయల్ చేయమని మీకు చెప్తారు. ఇది నిజానికి కాల్ ఫార్వార్డింగ్ కోడ్. దాంతో మీ ఓటీపీలు అండ్ వెరిఫికేషన్ కాల్స్ మీకు కాకుండా సైబర్ నేరగాడికి వెళ్లడం ప్రారంభం అవుతుంది. ఇలా మీ వాట్సాప్ హ్యాక్ అవుతుంది. మరి ఇలాంటి సందర్భాల్లో ఏం చేయాలి?

**మీ మొబైల్ హ్యాక్ అయ్యిందని అనుమానం వస్తే**

కాల్ ఫార్వార్డింగ్ ను సెట్టింగ్స్ లోకి వెళ్లి డిసేబుల్ చేయండి. ముఖ్యమైన ఫొటోలు/ ఫైల్స్ బ్యాకప్ చేసుకోండి. తెలియని లేదా అనుమానాస్పద యాప్స్ ను వెంటనే అన్ ఇన్ స్టాల్ చేయండి. ఫాక్టరీ రిసెట్ చేసి హైడ్ ఆప్షన్స్ ను తొలగించండి. యాప్స్ ను మళ్లీ కేవలం ప్లే స్టోర్/ యాప్ స్టోర్ నుంచే ఇన్ స్టాల్ చేయండి. వాట్సాప్ ను మళ్లీ ఇ న్ స్టాల్ చేసి, మీ నెంబర్ తో వెరిఫై చేయండి.

**వాట్సాప్ లాగిన్ బ్లాక్ అయితే:**

మీ అకౌంట్ ను తిరిగి పొందేందుకు WWW.Whatsapp.com/contact ద్వారా పొందొచ్చు. హైడ్ లేదా ప్రమాదకర యాప్స్ ను గుర్తించడానికి M-Kavach 2 (ప్రభుత్వ మొబైల్ సెక్యూరిటీ యాప్)ను ఇన్ స్టాల్ చేయండి.

**జాగ్రత్తలు అండ్ ఫిర్యాదులు:**

భద్రత కోసం వాట్సాప్/ఎస్ఎంఎస్ ద్వారా వచ్చే ఏపీకే ఫైళ్లను ఎప్పుడూ ఇన్ స్టాల్ చేయకండి. 21number వంటి ప్రత్యేక నంబర్లు డయల్ చేయమని చెప్పినప్పుడు ఎప్పుడూ చేయకండి. ఇవి కాల్ ఫార్వార్డింగ్ నంబర్లు కావొచ్చు. వాట్సాప్ లో 2 స్టెప్ వెరిఫికేషన్ ని తప్పనిసరిగా అమలు చేయండి. తక్షణ ఫిర్యాదు కోసం 1930- సైబర్ మోసాల హెల్ప్ లైన్(డబ్బు నష్టం జరిగితే) లేదా వెబ్ సైట్ www.cybercrime.gov.inలో ఫిర్యాదు నమోదు చేయాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సూచించింది.

## ఢిల్లీ కాలుష్యంపై స్పందించిన చైనా ఎంబసీ

మొదటి పేజీ తరువాయి

సంబంధించి పోస్టు చేశారు. చైనా కూడా గతంలో తీవ్రమైన పొగమంచుతో ఇబ్బందులు ఎదుర్కొంది. ప్రస్తుతం ఇలాంటి సమస్యను ఎదుర్కోంటున్న వాళ్లతో మా ప్రయాణాన్ని పంచుకునేందుకు మేము రెడీగా ఉన్నాం. గాలి కాలుష్యం పరిస్థితి నుంచి భారత్ త్వరలోనే బయటపడుతుందని నమ్ముతున్నామని పేర్కొన్నారు. ఇదిలాఉండగా చైనాలో కూడా గతంలో పలు నగరాల్లో తీవ్రంగా వాయు కాలుష్యం నెలకొంది. దీంతో చైనా గాలి నాణ్యత ప్రమాణాలను పాటించింది. రూల్స్ ఉల్లంఘిస్తే కఠినంగా చర్యలు తీసుకుంది. దీంతో ప్రస్తుతం అక్కడ స్వచ్ఛమైన గాలి వీస్తోంది. భారత్ కూడా వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఇలాంటి చర్యలే తీసుకుంటే పరిస్థితులు మారుతాయని నిపుణులు చెబుతున్నారు. విద్యుదుత్పాదన, రవాణా రంగాలే కర్బన ఉద్గారాలకు, కాలుష్యానికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. అందుకే చైనా ఎలక్ట్రిక్ వెహికిల్స్, పవన, సోలార్ ఎనర్జీపై భారీగా పెట్టుబడులు పెట్టింది. అంతేకాదు వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్న సమయంలో కాలుష్యానికి కారణమయ్యే ఫ్యాక్టరీలను కూడా తాత్కాలికంగా మూసివేసింది. కొన్నింటిని పట్టణాలు, నగరాల నుంచి దూరంగా తరలించి ఏర్పాటు చేసింది. దీనివల్ల అక్కడి పట్టణ, నగర ప్రాంతాల్లో గాలి నాణ్యత చాలావరకు మెరుగుపడింది. చైనా లాగే భారత్ కూడా అన్ని ప్రమాణాలు పాటిస్తే వాయు కాలుష్యాన్ని నియంత్రించవచ్చని నిపుణులు ప్రభుత్వానికి సూచనలు చేస్తున్నారు.

## తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఎదురుకాల్పులు

తెలంగాణ బ్యూరో, నవంబర్ 05 (తీన్మార్ న్యూస్): ఛత్తీస్‌గఢ్ – తెలంగాణ సరిహద్దులోని బీజాపూర్ జిల్లాలో బుధవారం మావోయిస్టులు – పోలీసుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. తాళ్లగూడెం పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో ఉన్న అన్నారం–మరిమల అడవుల్లో జరిగిన ఈ కాల్పుల్లో పలువురు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. ఘటనా స్థలం నుంచి భద్రతా దళాలు పెద్దఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఇంకా కాల్పులు కొనసాగుతుండగా.. మరోవైపు సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. కాగా.. ఎదురుకాల్పుల్లో ఎంతమంది మావోయిస్టులు హతమయ్యారన్న విషయంపై పోలీసులు అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.

## రోడ్డు ప్రమాదాలపై సర్కార్ ఫోకస్

హైదరాబాద్, నవంబర్ 05 (తీన్మార్ న్యూస్): రోడ్డు ప్రమాదాలపై విస్తృతంగా అవగాహన ర్యాలీలు నిర్వహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీఏ శాఖ అధికారులకు సూచించారు. ఇటీవల వరుస రోడ్డు ప్రమాదాలు, వాటిలో మరణాల సంఖ్య అధికం అవుతున్న నేపథ్యంలో యూనిసెఫ్ ఆధ్వర్యంలో ఆర్టీఏ మెంబెర్స్ రీజనల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ నాన్ అఫిషియల్ మెంబెర్స్ కు బుధవారం హైదరాబాద్ లోని మెర్క్యూరీ హోటల్□లో రోడ్డు భద్రతపై తీసుకోవాల్సిన చర్యలు, అవగాహన కల్పించాల్సిన అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ వచ్చే నెలలో నిర్వహించబోయే రోడ్ సేఫ్టీ మాసంలో భాగంగా ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఇటీవల కర్నూల్, చేవెళ్ల బస్సు ప్రమాదలు జరిగిన తీరు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలు, మరణాలు సంభవించకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకునేలా గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించి కరపత్రాలు పంచిపెట్టాలని సూచించారు. అలాగే రోడ్డు భద్రతపై స్కూల్□లు కాలేజీలు, విద్యా సంస్థల్లో వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి కేంద్ర ప్రభుత్వం రూ. లక్ష 50 వేలు వరకు అందిస్తున్న ఉచిత చికిత్స పథకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

**హైదరాబాద్ ఎంపిక:**

ఈ సందర్భంగా యూనిసెఫ్ ప్రతినిధి డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీస్ రిపోర్ట్ ప్రకారం 10-19 సంవత్సరాల వయసులో జరుగుతున్న మరణాల్లో ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు కారణమని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికిరోడ్డు ప్రమాదాలపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు యూనిసెఫ్ మూడు దేశాల్లో అవగాహన కల్పించడానికి ఎంపిక చేసిందని అందులో మన దేశం నుండి అహ్మదాబాద్, ముంబై, హైదరాబాద్ పట్టణాలను ఎంపిక చేసినట్టు తెలిపారు. దేశంలో సగటున 1317 రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటే అందులో ప్రతిరోజు 477 మరణాలు సగటున సంభవిస్తున్నాయని తెలిపారు. ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డీన్ డాక్టర్ శైలజ మాట్లాడుతూ రోడ్డు నిబంధనలపై స్కూల్□లు, కాలేజీల్లో అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు తెలవాలంటే విద్యార్థి దశ నుండి ప్రవర్తన ముఖ్యమైందని అందులో భాగంగా ఆక్టివ్, బ్లీడింగ్, కంట్రోల్ ప్రోగ్రాం అమలు చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి రీజనల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ నాన్ అఫీషియల్ మెంబెర్స్ (ఆర్టీఏ మెంబర్) పాల్గొన్నారు.

## వందేమాతరంకు 150 ఏళ్లు

న్యూ ఢిల్లీ, నవంబర్ 05 (తీన్మార్ న్యూస్): దేశభక్తి గీతం వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ (బిజెపి) శుక్రవారం దేశవ్యాప్తంగా 150 ప్రదేశాలలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనుంది. బుధవారం న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో ప్రసంగించిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్, జాతీయ గీతం వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలను పండుగగా జరుపుకోవాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించిందని ప్రకటించారు. ఈ నెల 26న జరుపుకునే రాజ్యాంగ దినోత్సవం వరకు పార్టీ వివిధ వందేమాతరం గాన కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఆయన అన్నారు. వందేమాతరం పాట జాతీయవాదం, ఐక్యత మరియు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సమిష్టి ప్రతిఘటన స్ఫూర్తికి స్ఫూర్తిదాయక చిహ్నంగా మారిందని ఆయన అన్నారు.



